# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

**Report on**

## National Cadet Corps (NCC) "one- day Trekking Camp"

**Organized by NCC - MITS**

**29 January 2017**











***Submitted by:*** **Dr N Naveen Kumar, NCC Caretaking officer, MITS**

National Cadet Corps' One **-** day **Trekking Camp** was conducted on 29 January 2017 at Horsley Hills. All 32-NCC cadets attended this camp. The cadets walked more than 8 Kms to reach the hill. The NCC instructor and PI Staff gave instructions to the cadets on weapon training, disaster management and personality development.

**Paper Clips:**



ఎన్‌సీసీ విద్యార్థుల ట్రెకింగ్

మండలంలోని అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు సోమవారం హార్సిలీహిల్స్‌లో ట్రెకింగ్ క్యాంప్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. కాలి నడకన వీరు హిల్స్ చేరుకుని రోప్ హ్యాండ్లింగ్, హిల్ క్లైమింగ్ తదితర వాటిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. యుద్ధ సమయాల్లో కొండలు ఎలా ఎక్కాలో..వాతావరణ విపత్తులను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. - కురబలకోట

సాక్షి Tue, 31 January 2017 epaper sakshi com//c/16489041



హార్సిలీ హిల్స్‌పై పలు విషయాలను తెలుసుకున్న మిట్స్ ఎన్‌సీసీ విద్యార్థులు

హార్సీలీ హిల్స్‌పై పలు విషయాలను తెలుతసుకున్న ఎన్‌సీసీ విద్యార్థులు

**కురబలకోట జనవరి 30 (కెఎన్ఎన్)** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి విభాగం వారు కళాశాలకు చెందిన 35 మంది ఆంధ్రా బెటాలియన్ ఇంజనీరింగ్ విద్యార్థులు ట్రెకింగ్ క్యాంపు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల సమీపంలో గల హార్సిలీ హిల్స్‌ను సందర్శించారు. ఈ 35 మంది విద్యార్థులు నడక దారిన హార్సిలీ హిల్స్‌కు చేరుకొన్నారు. విద్యార్థులకు రోప్ హ్యాండ్లింగ్, హల్‌క్లైమింగ్, మరియు ఇతర కార్యక్రమాలపై ఎన్‌సిసి విభాగపు ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. అంతేకాక వాటి ఉపయోగాలు కూడా విద్యార్థులకు వివరించారు. యుద్ధ సమయంలో కొండలను ఎలా ఎక్కాలో వివరించారు. వాతావరణ విపత్తులను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. విద్యార్థులు కూడా ఎంతో ఆసక్తిగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పలు విషయాలను తెలుసుకొన్నారని వారు తెలిపారు.

ఆంధ్రప్రభ Tue, 31 January 2017 epaper.prabhanews.com//c/16488350



ఎన్.సి.సి విద్యార్థులకు ట్రెక్కింగ్ క్యాంపు నిర్వహించిన మిట్స్‌కళాశాల

**కురబలకోటన్యూస్:** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి విభాగం వారు వారి 35-ఆంధ్రాబెడటాలియన్ ఇంజనీరింగ్ విద్యార్థులు ట్రెక్కింగ్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా కళాశాల దగ్గరలో గల హార్సిలీహిల్స్‌ను సందర్శించారు. ఈ 35 మంది విద్యార్థులు నడక దారిన హార్సిలీహిల్స్‌కు చేరుకొని అక్కడ రోప్‌హ్యాండ్లింగ్, హిల్‌క్లైంబింగ్ మరియు ఇతర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఉదయం 7.30కు మొదలు పెట్టిన వారి ప్రయాణాన్ని 11 గంటలకు హిల్స్‌పైకి చేరుకొని అక్కడ వారికి అవగాహనతోపాటు బి-సర్టిఫికేట్ మరియు సి-సర్టిఫికేట్‌లపై అవగాహన కల్పించారు. వాటి ఉపయోగాలను మరియు యుద్ధ సమయంలో కొండలను ఏవిదంగా ఎక్కాలి, మరియు వాతావరణ విపత్తులను ఎదురుకొనే అంశాలపై విభాగపు ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిట్స్ ఎన్.సి.సి కేర్ టేకింగ్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహాయం అందించిన కళాశాల యాజమాన్యంకు ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య Tue, 31 January 2017 epaper.suryaa.com/c/16488930